www.vishalabharati.com
epaper:vishalabharati.com

గురువారం, హైదరాబాద్
05 అక్టోబర్ 2023
సంపుటి:1 సంచిక:249

# విశాల భారతి

తెలుగు దినపత్రిక

**విలేకరులు కావలెను**

మీకు వత్తిడి లేని జర్నలిజంపై ఆసక్తి ఉందా..? అయితే మీకు ఆ అవకాశాన్ని మేం కల్పిస్తాం. స్థానిక సమస్యలపై అవగాహనతో కూడిన అనుభవం ఉంటే చాలు.. సమాజహితమే లక్ష్యంగా వెలువడి, ఎంతో నిబద్ధతతో తక్కువ కాలంలోనే రాష్ట్ర వ్యాప్తంగా శరవేగంగా విస్తరిస్తున్న 'విశాల భారతి' తెలుగు దినపత్రిక మీకు అవకాశం కల్పిస్తుంది. ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్ మెదక్ జిల్లాల్లో పనిచేసేందుకు జిల్లా ఇన్‌చార్జిలు, మండల రిపోర్టర్లు కావలెను. జర్నలిజంలో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.



సంప్రదించవలసిన నంబర్లు
ఫోన్ : 85004 62531,99084 15381
మెయిల్ : ashokvbnews@gmail.com

## కెసిఆర్ చేతిలో ఆగమైన తెలంగాణ పుస్తకావిష్కరణ

ఓయూ,విశాలభారతి: తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జాక్ స్టేట్ ప్రెసిడెంట్ వలిగొండ నరసింహ అధ్యక్షతన ప్రొఫెసర్ కోదండరాం ముఖ్యఅతిథిగా ఉస్మానియా యూనివర్సిటీ పొలిటికల్ సైన్స్ సెమినార్ హాల్లో బుధవారం సాయంత్రం కేసీఆర్ చేతిలో ఆగమైన తెలంగాణ పుస్తకాన్ని ప్రొఫెసర్ కోదండరాం చేతుల మీదుగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత ప్రొఫెసర్ మంద అశోక్ కుమార్ డాక్టర్ కే వీరస్వామి ,ఎస్ ప్రేమ్ కుమార్, సాంబ లక్ష్మయ్య విద్యార్థి సంఘ నాయకులు నిజ్జన రమేష్ ముదిరాజ్, ఎస్ నాగేశ్వరరావు, జంగిలి దర్శన్, ఎన్. సుమంత్ ,రవి నాయక్, నల్ల లతవిశ్వజన్ విద్యార్థులు రీసెర్చ్ స్కాలర్స్ పాల్గొన్నారు.



2 లో



## అధ్వానంగా ప్రభుత్వ పాఠశాల

మేడ్చల్ జిల్లా,శామీర్ పేట్ మండల పరిధిలోగల బొమ్మరాసిపేట గ్రామంలో పాఠశాల దుస్థితి దారుణం ఉంది. పాఠశాల అవరణంలో పెద్ద చెట్లు ,మురుకు నీరు, చెత్త చెదారంతో నిండి ఉంది.

2



## నూతన రహదారులతో శరవేగంగా గ్రామాల అభివృద్ధి

2

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- నందిగామ, పాశ మైలారం, పెద్దకంజర్ల, బచ్చుగూడెంలలో పర్యటించిన ఎమ్మెల్యే జిఎంఆర్
- రూ. 3 కోట్లతో నందిగామలో నూతన ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం
- 28 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు
- మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ



## అమీన్ పూర్ లో ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ

అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి బుధవారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు.

3



## యూనివర్సిటీ సినిమాని ఆదరించండి

- సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తి
- విద్యా రంగంలో జరుగుతున్న కార్పోరేట్, మరియు పేపర్ లీకేజీ లపై అధ్బుత సినిమా

ఓయూ, విశాలభారతి: తను నిర్మాణం చేసి యూనివర్సిటీ సినిమాను తెలంగాణ విద్యార్థి లోకం విజయవంతం చేయాలని సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తి ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులను

..మిగతా 2 లో



## గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

నియోజకవర్గంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

1

## సాగు నీళ్లు ఇస్తామని జిల్లా ప్రజలను మోసం చేసిన కేసీఆర్

- నిర్మించిన ఇళ్ళైనా బిఆర్ఎస్ కార్యకర్తలకు కాకుండా నిజమైన అర్హులకు ఇవ్వండి
- కేటీఆర్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పి అప్పుడే పర్యటించాలి.
- బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులునెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.

3





# యూనివర్సిటీ సినిమాని ఆదరించండి

- సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తి
- విద్యా రంగంలో జరుగుతున్న కార్పోరేట్, మరియు పేపర్ లీకేజీలపై అధ్బుత సినిమా
- 13 న విడుదల

**ఓయూ, విశాలభారతి:** తను నిర్మాణం చేసి యూనివర్సిటీ సినిమాను తెలంగాణ విద్యార్థి లోకం విజయవంతం చేయాలని సినీ నటుడు ఆర్.నారాయణ మూర్తి ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులను కోరారు.బుధవారం సాయంత్రం ఆయన తన సినిమా ప్రమోషన్ కార్యక్రమంలో భాగంగా ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు విద్యార్థి సంఘాల ప్రతినిధులతో సమావేశంలో అన్నారు. సమావేశానికి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ రీసెర్చ్ స్కాలర్ ఆర్ ఎల్ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా పీపుల్స్ స్టార్ ఆర్ నారాయణ మూర్తి మాట్లాడుతూ. యూనివర్సిటీ సమస్యలు విద్యా రంగం లో దేశవ్యాప్తంగా ఎదుర్కొంటున్నా సమస్యలు, ఎదురవుతున్న అంశాలను ఇతివృత్తంగా సినిమా తీసినట్లు చెప్పారు.

ఈ సినిమా యూనివర్సిటీ విద్యార్థులు తప్పకుండా చూడాలని కోరినారు.దేశంలో రాష్ట్రంలో కార్పోరేట్ విద్యా విధానం, పేపర్ లీకేజీలు విద్యార్థులు పడుతున్న బాధలు అయిన వివరించారు. ఈ నెల 13న, విడుదల చేస్తున్నట్లు, మరియు ఈ నెల 9న, మధ్యాహ్నం మూడు గంటలకు ప్రసాదల్యాబ్ లో విద్యార్థి సంఘాల కోసం ప్రత్యేకంగా ప్రీమియర్ షో ఏర్పాటు చేసినట్లు దానిని తిలకించండి అని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఓయూ వామపక్ష, ప్రజా సంఘాల విద్యార్థులు, ఓయూ లైబ్రరీ విద్యార్థులు పాల్గొన్నారు.



# అధ్వానంగా ప్రభుత్వ పాఠశాల

**శామీర్ పేట్, విశాలభారతి:** మేడ్చల్ జిల్లా,శామీర్ పేట్ మండల పరిధిలోగల బొమ్మరాసిపేట గ్రామంలో పాఠశాల దుస్థితి దారుణం ఉంది. పాఠశాల అవరణంలో పెద్ద చెట్లు ,మురుకు నీరు, చెత్త చెదారంతో నిండి ఉంది. దీంతో చెట్ల మూలంగా తరుచూ పాముల బెడతతో భయంగా భయంగా పాఠశాలకు వెళ్తున్న పరిస్థితి ఉంది. అసలే రాష్ట్ర వ్యాప్తంగా దగ్గు జలుబుతో ప్రజలు ఇబ్బంది పడుతుంటే మురుగు నీరుతో మరింత ప్రమాదంగా మారింది. ఏరియాకు ఎంతో మంది అధికారులు వస్తుపోతూ ఉన్నారే తప్ప పాఠశాల వైపు కన్నేత్తి చూడని దుస్థితి నెలకొంది. పేద మధ్యతరగతి విద్యార్థులు చదువుకోవడానికి ప్రభుత్వ పాఠశాలలకు వెళుతుండగా ఆ పాఠశాలలో కనీస ఎలాంటి వసతులు కల్పించకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. తమ పాఠశాలకు వసతులు కల్పించాలని అధికారులకు, అధికార పార్టీ ప్రజాప్రతినిదులకు విజ్ఞప్తులను చేసిన పట్టించుకోవడం లేదని గ్రామస్థులు వాపోయారు. తన ప్రైవేట్ విద్యాసంస్థలతో వేలకోట్ల సంపాదించిన చామకూరి మల్లారెడ్డి ప్రభుత్వ విద్యాసంస్థలను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తంచేశారు. డబ్బుల కోసం కాదని సేవ చెయ్యడం కోసం రాజకీయాల్లోకి వచ్చెనని పదె పదే చెప్పే మల్లారెడ్డి పేదల చదువుకొనే పాఠశాలను పట్టించుకోవడం లేదని అన్నారు. ఇప్పటికైనా మల్లారెడ్డికి నియోజకవర్గ ప్రజల మీద ప్రేమ ఉంటే ప్రభుత్వ పాఠశాలలన్నిటిని అభివృద్ధి చేయాలని కోరారు.




# నూతన రహదారులతో శరవేగంగా గ్రామాల అభివృద్ధి





- నూతన రహదారులతో శరవేగంగా గ్రామాల అభివృద్ధి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**పటాన్ చెరువిశాలభారతి :** పటాన్ చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రహదారులు విస్తరిస్తున్నామని, దీని మూలంగా అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం పటాన్ చెరు మండల పరిధిలోని నందిగామ, పాశమైలారం, బచ్చు గూడెం, పెద్దకంజర్ల గ్రామాలలో పర్యటించి 28 కోట్ల రూపాయల వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు చేశారు. ప్రధానంగా నందిగామ గ్రామంలో గ్రామ ప్రజల కోసం మూడు కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులతో నిర్మించిన నూతన ఫంక్షన్ హాల్ ను ప్రారంభించారు. అనంతరం పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ఓఆర్ఆర్ జంక్షన్ నుండి పెద్ద కంజర్ల మీదుగా శివానగర్ వరకు 22 కోట్ల రూపాయల హెచ్ఎండిఏ నిధులతో చేపట్టనున్న రహదారి విస్తరణ పనులకు పెద్ద కంజర్ల చౌరస్తాలో శంకుస్థాపన చేశారు.

బతుకమ్మ పండుగ పురస్కరించుకుని తెలంగాణ ప్రభుత్వం ప్రతిఏటా మహిళల కోసం అందించే బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని తోలి రోజు నందిగామ పాశమైలారం, బచ్చుగూడెంలలో గ్రామాలలో ప్రారంభించి చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశాలలో ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రహదారుల అభివృద్ధికి ప్రథమ ప్రాధాన్యత అందిస్తూ, ప్రాధాన్యత క్రమంలో నిధులు పంపిణీ చేస్తున్నారని తెలిపారు. నిరుపేద, మధ్యతరగతి ప్రజలు తమ వివాహాది శుభకార్యాలు అతి తక్కువ ఖర్చుతో చేసుకునేందుకు వీలుగా నందిగామ గ్రామంలో మూడు కోట్ల రూపాయల సిఎస్ఆర్ నిధులు కేటాయించి అత్యంత ఆధునిక వసతులతో కళ్యాణ మండపాన్ని నిర్మించడం జరిగిందని తెలిపారు. ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**బతుకమ్మ చీరల పంపిణీ..**

రాష్ట్రంలోని మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రీతిపాత్రంగా నిర్వహించుకునే బతుకమ్మ పండుగ సందర్భంగా ప్రతి మహిళ ఆనందంగా పండుగ నిర్వహించుకోవాలన్న సమన్నత లక్షలతో సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గంలోని అర్హులైన మహిళలందరికీ బతుకమ్మ చీరలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, ఎంపీపీ సుష్మ శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, ఎంపీడీవో బన్సీలాల్, సిఐ లాలు నాయక్, ఆయా గ్రామాల సర్పంచులు ఉమావతి గోపాల్, కృష్ణ, సుమతి రామచందర్, నరసింహ, రాజ్ కుమార్, నారాయణరెడ్డి, ఎంపీటీసీలు నాగజ్యోతి లక్ష్మణ్, మమత బిక్షపతి, వెంకట్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాండు, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, దశరథ్ రెడ్డి, బిక్షపతి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com







# గ్రామాల సమగ్ర అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **శివనగర్ గ్రామంలో రజక సంఘం, యూత్ భవనాల ప్రారంభోత్సవం**

**పటాన్ చెరు(జిన్నారం)విశాలభారతి :** నియోజకవర్గంలోని అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.
జిన్నారం మండలం శివనగర్ గ్రామంలో 10 లక్షల రూపాయలతో నిర్మించిన యూత్ బిల్డింగ్, 15 లక్షల రూపాయలతో నిర్మించిన రజక సంఘం భవనాలను మంగళవారం స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలోని అన్ని వర్గాల సంక్షేమం కోసం నిధులు కేటాయించడంతో పాటు, సామాజిక భవనాల నిర్మాణాలకు కృషి చేస్తున్నామని తెలిపారు. అనునిత్యం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు.nఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, గ్రామ సర్పంచ్ రేఖా కృష్ణ, ఎంపీటీసీ సంతోషి మహేష్, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, కుల సంఘాల ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సాగు నీళ్లు ఇస్తామని జిల్లా ప్రజలను మోసం చేసిన కేసీఆర్



- **నిర్మించిన ఇళ్లైనా బిఆర్ఎస్ కార్యకర్తలకు కాకుండా నిజమైన అర్హులకు ఇవ్వండి**
- **కేటీఆర్ జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పి అప్పుడే పర్యటించాలి.**
- **బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులునెల్లి శ్రీవర్ధన్ రెడ్డి.**

**షాద్ నగర్,విశాలభారతి:** పాలమూరు,రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ ను నిర్మించి రంగారెడ్డి జిల్లాలోని ప్రతి నియోజకవర్గానికి లక్ష ఎకరాలకు నీళ్లు ఇస్తా అని మోసం చేసిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. పాలమూరు ఎత్తిపోతల పథకం ద్వారా లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్, ప్రాణహిత చేవెళ్ల ద్వారా కృష్ణా జలాలను ఇస్తా అని రీడిజైన్ల పేరుతో ప్రాజెక్ట ఊసే లేకుండా చేసారని అన్నారు.డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు షాద్ నగర్ నియోజకవర్గంలో దాదాపు 20వేల మంది అర్హులు ఉన్నారని, కేవలం 1864 మాత్రమే నిర్మించారని, నిర్మించిన ఇళ్లనైనా బిఆర్ఎస్ కార్యకర్తలకు కాకుండా నిజమైన అర్హులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.జిల్లా ప్రజలకు ముందుగా క్షమాపణ చెప్పి ఆ తర్వాత కేటీఆర్ రంగారెడ్డి జిల్లాలో పర్యటించాలని ఆయన డిమాండ్ చేశారు.కేవలం శంకుస్థాపన లేనా నియోజకవర్గాన్ని ఏమైనా అభివృద్ధి చేస్తారా? అని ప్రశ్నించారు.ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసారని, ప్రభుత్వ ఉద్యోగాలు దేవుడెరుగు కనీసం ప్రయివేట్ కంపెనీలలోనైనా ఉద్యోగాలు కల్పించండని అన్నారు.షాద్ నగర్ నియోజకవర్గం లో గొప్పగా శంకుస్థాపనలు చేశారు, గ్రామాలలో రోడ్లు అలాగే ఉన్నాయని మండిపడ్డారు.



# మల్లారెడ్డిది ఓట్ల రాజకీయం

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని యధావిధిగా ఉంచాలని కమిషనర్ కు కాంగ్రెస్ నాయకుల వినతి**

**బోడుప్పల్,విశాలభారతి:** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ వీరారెడ్డి నగర్ లో నిర్మాణంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను ఇతర అవసరాల కోసం మంత్రి మల్లారెడ్డి కేటాయించడాన్ని నిరసిస్తూ తిరిగి కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి కేటాయించాలని విజ్ఞప్తి చేస్తూ బోడుప్పల్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆసర్ల బీరప్ప ఆధ్వర్యంలో బోడుప్పల్ మున్సిపల్ కమిషనర్ వేణు గోపాల్ రెడ్డికి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 20 సంవత్సరాల క్రితం 26వ డివిజన్ వీరారెడ్డి నగర్ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణం ప్రారంభమైందని,నిధుల లేమి కారణంగా నిర్మాణం మధ్యలో ఆగిందని, ఇదే అదునుగా స్థానిక మంత్రి మల్లారెడ్డి ఓట్ల కోసం కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఇతరులకు కేటాయించారని,కమిషనర్ తక్షణమే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని యధావిధిగా కాంగ్రెస్ పార్టీకి కేటాయించాలని విజ్ఞప్తి చేశామని అన్నారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ సరైన విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు తోటకూర అజయ్ యాదవ్,బొమ్మకు కళ్యాణ్ కుమార్,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలరాజు గౌడ్, వెంకటేష్ గుప్తా, కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ కార్పొరేటర్ రాపోలు ఉపేందర్,యూత్ కాంగ్రెస్ నాయకులు రామగళ్ళ నర్సింగ్ రావు,విజయ్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు



# అమీన్ పూర్ లో ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ

**అందజేసిన మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి**

**పటాన్ చెరువిశాల భారతి:** అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి బుధవారం మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. పరిధిలోని మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని చీరలను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పాండురంగా రెడ్డి మాట్లాడుతూ ఆడబిడ్డల ఆత్మగౌరవం కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ బతుకమ్మ చీరలు అందిస్తున్నారని తెలిపారు..ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ కల్పన ఉపేందర్ రెడ్డి, కొల్లూరి చంద్రకళ గోపాల్, బిజిలి రాజు నవనీత, జగదీష్, కవితా శ్రీనివాస్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజ్, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యూనుస్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు, శేఖర్ కొల్లూరి యాదగిరి, చౌటకూరి మహిపాల్ రెడ్డి ,ఆంజనేయులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# రాష్ట్రసాధనకై ఉద్యమించిన ఇంద్రారెడ్డి

**ఓయూ,విశాలభారతి:** ఉస్మానియా యూనివర్సిటీలో ఓయూ విద్యార్థి జేఏసీ ఆధ్వర్యంలో మహనీయుల జయంతి ఉత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. భాగంగా పటోళ్ల ఇంద్రారెడ్డి జయంతినీ ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమం ఓయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు గడ్డం శ్రీరామ్ చేతుల మీదుగా జరగగా ఓయూ పీహెచ్డీ విద్యార్థులు రామ నర్సింహగౌడ్ హాజరయ్యారు, ఈ కార్యక్రమానికి ఓయూ జేఏసీ కార్యదర్శి నేతాజీ , టి ఎస్ ఎస్ ఓ రాష్ట్ర కార్యదర్శి మీసాల వంశీ, సెక్రటరీ రేవంత్, ఓయూ జేఏసీ సీనియర్ నేత ప్రసాద్, ఓయూ జేఏసీ హాస్టల్ ఇంచార్జ ఉదయ్ మంజునాథ,కోనేష్, పాల్గొన్నారు.




# ఎన్టీఆర్ ఘాట్ నిరాహారదీక్షలో పాల్గొన్న కూతాడి నర్సింహ

**మేడిపల్లి, విశాలభారతి:** చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ కు నిరసనగా ఎన్టీఆర్ ఘాట్ లో కూకట్ పల్లి ఇంచార్జ్ నందమూరి సువాసిన అధ్వర్యంలో ఏర్పాటు చేసిన నిరాహార దీక్ష లో పిర్జాదిగూడ టిడిపి అధ్యక్షులు కూతాడి నర్సింహ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా కూతాడి నర్సింహ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు రానున్న ఎన్నికలలో జగన్ బండారం భయటపెట్టి, గద్దెదించుతాడనే భయం తో అక్రమ అరెస్టు చేసి ఇబ్బందులకు గురి చేస్తున్నాడని, ప్రజలు ప్రతి విషయం గమనిసదతున్నారని, రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపును ఎవరూ అడ్డుకోలేరని దీమా వ్యక్తం చేశారు.ఇ కార్యక్రమం లో బోడుప్పల్ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు రామోల శ్రవణ్ కుమార్, భాస్కర్ రెడ్డి, జి.లక్ష్మణ్, వీరమణి, సువర్ణ, కృష్ణవేణి, షాన్ పాషా కార్పొరేషన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



మండల పరిధిలోని అంతాయిపల్లిలో కలెక్టరేట్ కార్యాలయంలో గృహలక్ష్మి లబ్ధిదారులకు మంత్రి మల్లారెడ్డి పత్రాలు పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి అధికారులు బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు







# ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు

**అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ పాండురంగారెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి:** మిషన్ భగీరథ ద్వారా ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తున్నామని అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డి అన్నారు. మున్సిపల్ పరిధిలోని 17వ వార్డ్ రూప శ్రీ కౌంటీ, నందన్ మెడోస్, శంకర్ గ్రీన్ హోమ్స్, దుర్గ ప్రావిన్స్ కాలనీలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు అందించే కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ పాండురంగ రెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకీ అభివృద్ధి పదంలో దూసు కెళ్తున్న అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా రక్షిత మంచినీరు అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొల్లూరి చంద్రకళ గోపాల్, కల్పన ఉపేందర్ రెడ్డి, బోయిని బాలమణి బాలరాజు, బిజిలి రాజు, నవనీత జగదీష్, కవితా శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు తల్లారి రాములు, యునుస్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శేఖర్, ఆంజనేయులు, చౌటకూరి మైపాల్ రెడ్డి, కొల్లూరి యాదగిరి, హెచ్ఎండబ్ల్యుఎస్ జీఎం బి.నారాయణ, డీజీఎం చంద్రశేఖర్, ఏఈ అమీరుద్దీన్, కాలనీవాసులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

**శామీర్ పేట్, విశాలభారతి:** శామీర్ పేట్ మండల కేంద్రంలోని అలియాబాద్ గ్రామంలో నాలుగవ వార్డ్ లోని వడ్డెర బస్తీలో ఉన్న రేణుక ఎల్లమ్మ, గండి మైసమ్మ, అమ్మవార్ల పునర్నిర్మాణానికి అలియాబాద్ గ్రామ సర్పంచ్ వర్డ్ సభ్యులు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మంత్రి మల్లారెడ్డి సహకారంతో అభివృద్ధి చేశామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమార్, ఉప సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, రైతుబంధు కన్వీనర్ కంఠం కృష్ణారెడ్డి, వార్ సభ్యులు మదుసూదన్ రెడ్డి, రాజు, నాగేష్, లింగం, మరియు మాజీ సర్పంచ్ గాదె ఎల్లయ్య , బి.ఆర్.ఎస్ రైతు బంధు సమితి కన్వీనర్ కంఠం కృష్ణారెడ్డి, వల్లపు మల్లేష్, జగదీష్ గౌడ్, వల్లపు నర్సింమా, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





# బాలాజీ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్న మైనంపల్లి దంపతులు

**అల్వాల్, విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత మొట్టమొదటిసారిగా అల్వాల్ లోని బాలాజీ వెంకటేశ్వర స్వామిని మైనంపల్లి హన్మంతరావు దంపతులు దర్శించుకున్నారు.
ఈ సందర్భంగా ఆలయ ఈవో వీరేశం ప్రత్యేక పూజలు చేసి ప్రసాదాలను అందజేశారు. అనంతరం వెంకటాపురం డివిజన్ భూదేవి నగర్,రాజీవ్ నగర్ కాలనీలలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్, లక్ష్మీ కాంత్ రెడ్డి ,బొబ్బిలి సురేందర్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, రాజసింహారెడ్డి, తోట మధు, కిట్టు, ఉదయ్ నాగేశ్వరరావు ప్రవీణ్, జ్యోతి కామాక్షి భబిత ,కవిత, రమాదేవి భాస్కర్ ,రఘు, మల్లెల శివ ,పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



# బోడుప్పల్లో 'బతుకమ్మ చీరల' పంపిణీ

- **ఆడపడుచులకు కేసీఆర్ పండుగ కానుక చీరలు**
- **కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి**

**మేడిపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఆడపడుచులకు బతుకమ్మ పండుగ కానుకగా ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న "బతుకమ్మ చీరల" పంపిణి కార్యక్రమం బోడుప్పల్ నగర పాలక సంస్థ పరిధిలోని బొమ్మక్ బాలయ్య ఫంక్షన్ హాల్లో జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మేయర్ సామల బుచ్చి రెడ్డి,డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మి రవి గౌడ్, ఐదవ డివిజన్ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణి చేసారు.ఈ సందర్భంగ సింగిరెడ్డి పద్మా రెడ్డి మాట్లాడుతూ పేద ధనిక అని తేడా లేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గౌరవప్రదంగా సుఖసంతోషాలతో బతుకమ్మ పండుగ జరుపుకోవాలనే లక్ష్యంతో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ప్రతి సంవత్సరం జరుగుతుందని, తెలంగాణ ఆడపడుచులకు కేసిఆర్ ప్రభుత్వం అందిస్తున్న పండుగ కానుక బతుకమ్మ చీరలు అని,రేషన్ కార్డు ఉన్న ప్రతి ప్రతి మహిళ బతుకమ్మ చీరలు పొందవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు సభ్యులు,స్థానిక నాయకులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# అంగన్వాడి టీచర్ల సమస్యలు పరిష్కరించాలి

- **తెలంగాణలో బిజెపి అధికారం ఖాయం..**
- **బిజెపి సీనియర్ నాయకులు డి ఎస్ రెడ్డి..**

**హైదరాబాద్,విశాల భారతి:** రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కావాలంటే తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావాలని ముషీరాబాద్ బిజెపి సీనియర్ నాయకులు డి ఎస్ రెడ్డి పేర్కొన్నారు.బుధవారం ఇందిరా పార్క్ లో అంగన్వాడీ టీచర్లను కలిసి వారి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.వీరి పట్ల ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవరించడం సరికాదన్నారు.అంగన్వాడి టీచర్లతో ప్రభుత్వం పనులు చేయించుకుంటూ వారి సమస్యలను విస్మరించడం ఏమిటని ప్రశ్నించారు. విద్యార్థులు నిరుద్యోగులు ఉద్యోగులు అంగన్వాడి టీచర్లు సమస్యలతో పాటు అనేక సమస్యలు పరిష్కారం కు తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఒకటే మార్గమన్నారు. రాష్ట్రంలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని అందుకు అనుగుణంగా బిజెపి ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



# బతుకమ్మ చీరలు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ

**మూడు చింతలపల్లి, విశాలభారతి:** మూడుచింతలపల్లి మండల కేంద్రం రైతువేదిక ఆవరణలో బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరుపున మహిళలకు అందించే బతుకమ్మ చీరలను కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పంపిణీ చేశారు. దాంతో పాటు స్పోర్ట్స్ కిట్ లను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ హారిక మురళి గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ఎంపీటీసీలు సర్పంచులు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.